# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 02 జనవరి 2025

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు 8


## జర్నలిస్టులు నూతన ఒరవడిని కొనసాగించాలి



3



వివరాలు 2లో

## మల్లన్న క్షేత్రంలో

# భక్తుల రద్దీ

## రైతులను నేరస్తులుగా భావించడం

# దారుణం

### మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, జనవరి1(నినాదం న్యూస్):** రైతు భరోసా విషయంలో కూడా రైతులను నేరస్తులుగా భావించడం దారుణమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి విజయవంతంగా రైతుబంధును ఎగ్గొట్టి, రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని విమర్శించారు. వ్యవసాయ మంత్రి, ఆర్థిక మంత్రి, సీఎం రైతు భరోసాకు కోతలు పెట్టేందుకు కుస్తీ పడుతున్నారన్నారు. ఇదే రేవంత్ రెడ్డి గతంలో రైతుబంధు ఏడాదికి మూడుసార్లు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారని గుర్తు చేశారు.

**నేను శిక్షార్హుడినని రేవంత్ సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంటున్నాడు..**

అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదన్నారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట అధికారంలో ఉంటే ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాలుకకు నరం లేదు.. ఏదైనా మాట్లాడుతాడని.. అధికారంలోకొస్తే ఏదైనా మరచిపోతారని ధ్వజమెత్తారు. రుణమాఫీకి షరతులు పెట్టి సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద అన్ని రికార్డులు ఉన్నాయని.. ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులతోనే కేసీఆర్ 11 సార్లు రైతుబంధు రైతులకు ఇచ్చారన్నారు. రైతు భరోసాకు రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందేనన్నారు. 'నేను ఇస్తున్న సమాచారం అంతా సరైందేనని.. తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు లెక్కలు తేలినా మీరు తీసుకోబోయే చర్యలకు నేను శిక్షార్హుడిని' అని రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అంటున్నాడని ఆరోపించారు.

**రైతులను అవమానపరచడం కాదా?**

దేశానికి అన్నం పెట్టే రైతు ఎండనక వాననక ఆరుగాలం మిగతా2లో



2లో

## కోట్‌పల్లి ప్రాజెక్టులో..

# పర్యాటకుల సందడి

కోట్‌పల్లి ప్రాజెక్టులో పర్యాటకులు సందడి చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముందుగా వికారాబాద్ పట్టణ పరిధిలోని అనంతగిరి కొండల్లోని అనంత పద్మనాభ స్వామి దర్శించుకున్న పర్యాటకులు, భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే కోరికతో

# గట్టిగా పని చేస్తున్నాం

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3లో



## మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**చేర్యాల, జనవరి 1(నినాదం న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 20వేల మందికి పైగా భక్తులు కొమురవెల్లికి తరలివచ్చినట్లు ఆలయవర్గాలు తెలిపాయి. కొత్త సంవత్సరం మొదటి రోజు కావడంతో సైతం చేర్యాల, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, జనగామ, బచ్చన్నపేట, కరీంనగర్ తదితరల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. కాగా, ప్రతి ఏటా మొక్కులు చెల్లించుకునే భక్తులు వేకువజామునే మల్లన్న క్షేత్రానికి చేరుకున్నారు. కోనేటిలో పవిత్ర స్నానం ఆచరించి, నేరుగా స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారిని దర్శించుకుని కోరికలు తీర్చాలని వేడుకున్నారు. మరికొంత మంది భక్తులు అర్చన, ప్రత్యేక పూజలు, కేశఖండన, నజరు, మహామండపం, చిలుక పట్నం, బోనం, టెంకాయలు, హుండీలలో కానుకలు వేసి మొక్కులు తీర్చుకున్నారు . గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

## కోట్‌పల్లి ప్రాజెక్టులో పర్యాటకుల సందడి

**వికారాబాద్, జనవరి 1(నినాదం న్యూస్):** కోట్‌పల్లి ప్రాజెక్టులో పర్యాటకులు సందడి చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ముందుగా వికారాబాద్ పట్టణ పరిధిలోని అనంతగిరి కొండల్లోని అనంత పద్మనాభ స్వామి దర్శించుకున్న పర్యాటకులు, భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ధారూరు మండల పరిధిలోని కోట్ పల్లి ప్రాజెక్టులో పిల్లా పాపలతో కలిసి బోటింగ్ చేస్తూ ఆనందోత్సహాల మధ్య గడిపారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి సైతం అధిక సంఖ్యలో ప్యామిలీతో కలిసి వచ్చారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లోకి భక్తులు పోటెత్తుతున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు భారీగా తరలి వచ్చారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల, జనవరి 01(నినాదం న్యూస్):** నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**చేవెళ్ల, జనవరి 01( నినాదం న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శిశుపాల్.అనంతరం నూతన 2025 క్యాలెండర్ ను హరీష్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బియర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు.

# రైతులను నేరస్తులుగా భావించడం దారుణం

**(మొదటిపేజీ తరువాయి..)**



కష్టపడి అందరికీ అన్నం పెట్టే రైతుకు షరతులు పెడతావా? అంటూ మండిపడ్డారు. బడా బాబులకు, పారిశ్రామికవేత్తలకు ఎలాంటి షరతులు లేకుండా వేలకోట్లు మాఫీ చేస్తారని.. రైతులంటే షరతులు వస్తున్నాయంటూ విమర్శించారు. రైతులకు బేడీలు వేసి అవమానించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రైతు భరోసా విషయంలో కూడా రైతులను నేరస్తులుగా భావించడం దారుణమన్నారు. అన్నదాతలంటే అంత అలుసు ఎందుకు రేవంత్ రెడ్డి నీకు అంటూ నిలదీశారు. రుణమాఫీ కోసం రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పారని.. ఇప్పుడు రైతు భరోసా కోసం మళ్లీ పైరవీకారుల చుట్టూ కాంగ్రెస్ నాయకులు చుట్టూ తిరగాలని మీరు చూస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుల కడుపులో చల్ల కదలకుండా.. ఇంట్లో నుంచి కాలుబయట పెట్టకుండా రైతుబంధు డబ్బులు నేరుగా బ్యాంకులో పడ్డాయని గుర్తు చేశారు. కానీ, రేవంత్ రెడ్డి పైరవీకారుల చుట్టూ కాంగ్రెస్ నాయకులు చుట్టూ రైతులను తిరిగేలా చేస్తున్నాడని విమర్శించారు.

**ఎకరానికి రూ.15వేలు ఇవ్వాల్సిందే..**

కేసీఆర్ గతంలో ఇచ్చిన విధంగా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అధికారంలోకి వస్తే తాము రూ.15వేలు ఇస్తామన్నారని గుర్తు చేశారు. వానాకాలం, యాసంగి కలిపి ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. సంగారెడ్డిలో ఎక్కువ పండే ఎక్కువ సాగవుతుందని.. పత్తిని సాగు చేసే రైతులకు పెట్టుబడి సహాయం ఒకేసారి ఇస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తున్నదన్నారు. ఏడు, ఎనిమిది నెలలు సాగు చేసే పంటలలకు పసులు, అల్లం, పత్తి రైతులకు ఒకేసారి రైతుభరోసా ఇస్తామంటే రైతుల కడుపుకొట్టడమేనన్నారు. వానకాలంలో కోటి నలభై వేల ఎకరాలు సాగవుతాయని.. యాసంగి కొచ్చేటప్పటికి 50 లక్షలు ఎకరాల్లో పత్తి సాగు చేసే రైతులు చేయరన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ జిల్లాలో పత్తి సాగవుతుందని.. ఎక్కువ శాతం చిన్న సన్న కారు రైతులు, దళితులు గిరిజనులు, మాత్రమే ఎక్కువ పత్తిని సాగు చేస్తారన్నారు.

# అనుమతులు లేని ఫామ్‌హౌస్‌లపై కేసు నమోదు

- **ఫామ్ హౌస్‌లో ఉక్కమద్యం,**
  **సౌండ్‌బాక్స్ స్వాధీనం**



**చేవెళ్ల, జనవరి 01(నినాదం న్యూస్):** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం 31 రాత్రి డిసెంబర్ చేవెళ్ల మండలపరిధిలోని ఫామ్‌హౌస్ లలో మద్యం ఎరులై పారింది. ప్రభుత్వం, పోలీస్ లు ఎన్ని ఆంక్షలు పెట్టిన, రూల్స్ బ్రేక్ చేస్తూ ఫామ్ హౌస్ లు అద్దెకు తీసుకుని, ఫామ్ హౌస్ నిర్వాహకుల సహకారంతో అర్ధరాత్రి వరకు ఫామ్ హౌస్ లలో పార్టీలు నిర్వహిస్తూ, మద్యం మత్తులో యువత చిందులేసింది. మద్యం, హుక్కా సేవిస్తూ భారీ శబ్దాలతో పార్టీ నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో చేవెళ్ల మండలపరిధిలోని ముడిమ్యాల గేటువద్ద ఉన్న జెడ్.ఎన్ ఫామ్ హౌస్ మరియు మ్యాంగో రిట్రీట్ ఫామ్ హౌస్‌పై పోలీస్‌లు కొరడా జూలిపించారు. చేవెళ్ల సీఐ ఎం భూపాల్ శ్రీధర్, సిబ్బందితో కలిసి ఫామ్‌హౌస్‌లపై రైడ్ నిర్వహించారు. అక్కడ అనుమతి లేకుండా మద్యం మరియు హుక్క సేవిస్తున్న వారిని అదుపులో తీసుకొని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.

# డబ్బులు డ్రా చేద్దామని వెళితే అకౌంట్ ఖాళీ




**చేవెళ్ల, జనవరి 01(నినాదం న్యూస్):** డబ్బులు డ్రా చేద్దామని వెళితే అకౌంట్ ఖాళీ చేశాడు ఓ గుర్తు తెలియని వ్యక్తి. బాధితుడి వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన కావలి బందయ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో చేవెళ్ల మండలకేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎటిఎంలో నగదు విత్ డ్రా చేయడానికి వెళ్లిన బందయ్య అనే వ్యక్తి నుండి గుర్తు తెలియని వ్యక్తి, ఎటిఎం కార్డు తో 29వేల రూపాయలు కొల్లాగొట్టాడు. బందయ్య ఎటిఎంలో డబ్బులు డ్రా చేస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికి వచ్చి తనకు 1000 రూపాయలు అవసరం ఉన్నాయని చెప్పి తన కార్డుని బందయ్యకు ఇచ్చి వెయ్యి రూపాయలు డ్రా చేశాడు. డబ్బులు ఇచ్చిన తర్వాత కార్డును తారుమారు చేసి 29000 రూపాయలను బందయ్య అకౌంట్ నుండి డ్రా చేసుకున్నాడు. తర్వాత రోజు తన అకౌంట్ చెక్ చేసుకోగా తన అకౌంటు నుండి 29000 విత్ డ్రా అయ్యాయని తెలుసుకుని, మోసపోయానని గ్రహించి చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# ఇన్సూరెన్స్ అందరికీ అవసరం

- ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**హన్మకొండ, జనవరి1(నినాదం న్యూస్):** సమాజంలో ప్రతి ఒక్కరికీ ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ అవసరమని ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. ఎల్ఐసి స్టార్ హెల్త్ క్యాలెండర్‌ను బుధవారం టేకులగూడెంలోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్క కుటుంబానికి అవసరమని చెప్పారు. ఇన్సూరెన్స్ విలువ తెలియాలంటే ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిన వారిని చూస్తే తెలుస్తుంది అన్నారు. ప్రస్తుత రోజుల్లో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. కావున ప్రతి ఒక్కరు ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకుని కుటుంబాన్ని ధీమాగా ఉంచాలని సూచించారు. ఎల్ఐసీలో పాలసీలు సురక్షితమైనవని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న సంస్థ ఎల్ఐసి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



**ఖమ్మం, జనవరి 01(నినాదం న్యూస్):** కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం -2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యుజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికే న్యూస్ ఉపేందర్, యాదగిరి, పి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే కోరికతో

# గట్టిగా పని చేస్తున్నాం

- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 1(నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.






## టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు

**ఖమ్మం, జనవరి01(నినాదం న్యూస్):** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ హడ్ హక్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు హాజరై కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేసి మాట్లాడారు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలంగాణలో అధిక సంఖ్యలో సభ్యతాలు నమోదయాయని సంతోషం వ్యక్తం చేశారు, అందులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నుంచి అత్యధికంగా సభ్యత్వాలు నమోదు అయ్యి రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచినందుకు కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమం డిసెంబర్ 31తో ముగియనుండగా అభిమానుల కోరిక మేరకే ప్రియతమ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు గారు మరొక 15 రోజులు సభ్యత్వాలు పొడిగింపు నిర్ణయించడం జరిగిందని అన్నారు, సకాలంలో చేసుకోలేని అభిమానులు ఈ 15 రోజులలో మీరు మీ కుటుంబ సభ్యులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకొని భారీ సంఖ్యలో సభ్యత్వాలు తెలంగాణలో నమోదయ్యేలా తెలుగుదేశంపార్టీకి సహకరించాలని కోరారు, అనంతరం హరీష్ గారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు అనుభవించి పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయిన కార్యకర్తలు మాత్రం బలమైన శక్తిగా మారి పార్టీకి అండగా ఉంటూ పిలిస్తే పలికే విధంగా ఉండి సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్రంలో 1, 50,000 పైచిలు కు సభ్యత్వాలు అయ్యాయని సంతోషిస్తూ.. తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవాన్ని తీసుకురావాలని, ఒక ఖమ్మం నియోజకవర్గంలో సుమారు లక్ష్య సభ్యత్వాలు అవ్వాలని కార్యకర్తలను కోరారు, తెలంగాణ రాజకీయాల్లో బలమైన శక్తిగా పార్టీని నిలబెట్టాలని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, రాజ రాజేశ్వరి, మందపల్లి రజిని, సత్యనారాయణ, మంద వెంకటనారాయణ, మార్నిడు పుల్లారావు, నల్లమల రంజిత్, మందపల్లి కోటి, చంద్ర రవి, పాలడు కృష్ణ ప్రసాద్, కామ అనిత, కోనేరు రాణి, నాగండ్ల లక్ష్మణ్, చావా రామారావు, మీగడ రామారావు, చింతనిప్పు నాగేశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



**శంషాబాద్, జనవరి 1 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలిపిన ముగ్గురు ఎమ్మెల్యేలు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావడంతో, 2025 వ సంవత్సరం కు స్వాగతం పలికారు రాజేంద్రనగర్, షాద్నగర్, చేవెళ్ల నియోజకవర్గాల అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న దశరథ్ నాయక్



**మహేశ్వరం, జనవరి 1 (నినాదం న్యూస్):** కడ్తాల్ చర్చిలో క్రైస్తవ సోదరసోదరీమణులతో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి వెల్కం చెప్పారు. అనంతరం యోహెూవా నిస్సి మినిస్ట్రీస్ క్యాలెండర్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు అదేవిధంగా కడ్తాల్ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. ఆటల పోటీలో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సఫియా పాస్టర్ క్రైస్తవ సోదరి సోదరీమణులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి

### • ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, జనవరి 1(నినాదం న్యూస్):** నాణ్యమైన కంపెనీ మందులు రైతులకు అమ్మి వారి మన్ననలు పొందాలని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జనగాం క్రాస్ రోడ్ గాంధీనగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వీరాంజనేయ ట్రేడర్స్ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించి అభివృద్ధి చెందాలన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులు యూరియా, డీఏపీ బస్తాలు నాణ్యమైనవి అందజేసి వారి అభ్యున్నతికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు ధరావత్ సురేష్, 13వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు షేక్ రఫీ, వార్డు ఉపాధ్యక్షుడు బి.జానీ నాయక్, శైలేంద్ర చారి, వేణు గౌడ్, బాలెంల ఉప్పలయ్య, వెంకన్న, జక్కలి సైదులు, కనకయ్య, నరసింహ, కే. శ్రీనివాస్, లింగ నాయక్, రవి, రాము, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎటుపోతోంది..?

### • పెరిగిన క్రైమ్‌రేట్‌పై హరీశ్‌రావు ఆందోళన

**హైదరాబాద్, జనవరి 1(నినాదం న్యూస్):** ఏ దేశంలో అయినా అంతర్గత భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని.. ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఒక రాష్ట్రం, జిల్లాలో పెట్టుబడి పెట్టాలంటే నేషనల్ క్రైమ్ బ్యూరోలో క్రైమ్‌రేట్ ఎంతుంది? క్రైమ్ జరిగితే ఎంత మందిని పట్టుకుంటున్నారు..? రాష్ట్రంలో ఎన్ని రేప్ కేసులు జరుగుతున్నాయి ? శాంతి భద్రతలు ఎలా ఉన్నాయని చూసి పెట్టుబడులు పెడుతారన్నారు. క్రైమ్‌రేట్‌లో తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఎల్లో జోన్లకు వెళ్లిందని.. ఇది ఎంతో బాధాకరమైన విషయమన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదిహేనేళ్లలో తెలంగాణ ఎప్పుడు ఎల్లో జోన్‌లోకి వెళ్లలేదని.. దక్షిణాదిలో ఎల్లో జోన్‌లో ఉన్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో క్రైమ్‌రేట్ 23శాతం పెరిగిందని.. రేప్ కేసులు 29శాతం పెరిగాయన్నారు. దళితులు, గిరిజనులపై రేప్ కేసులు 12శాతం పెరిగాయని.. రాష్ట్రం ఎటు పోతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

**తెలంగాణ పోలీస్.. బెస్ట్ పోలీస్..**

తెలంగాణ రాష్ట్ర పోలీసులు బెస్ట్ పోలీసులని.. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చి క్రైమ్ కంట్రోల్ ఎలా చేయాలని నేర్చుకునేవారన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ రాష్ట్ర పోలీసులు తెలంగాణ పోలీసుల వద్ద ట్రైనింగ్ తీసుకునేవారన్నారు. ఇప్పుడు ఉన్నది కూడా అదే పోలీసులేనని.. దేశానికే ట్రైనింగ్ ఇచ్చిన పోలీసులను ఈ రోజు రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం వాడుకుంటున్నాడని మండి పడ్డారు. తెలంగాణ పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాడు రేవంత్ రెడ్డి అని.. హాక్ ఐ లాంటి భద్రత సంబంధించిన యాప్ ఉండేదని.. అది మహిళలకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ యాప్‌ని ఇప్పుడు బంద్ చేశారని.. డయల్ 100 పూర్తిగా ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మూడు నిమిషాల్లో గతంలో వచ్చిన పోలీసులు ఇప్పుడు 10 నుంచి 15 నిమిషాలు క్రైమ్‌సీన్‌కి రావడానికి టైం పడుతుందన్నారు.

**సెకండ్ కూడా కీలకమే..**

కాంగ్రెస్ ప్రభుత్వం టెక్నాలజీని సరిగ్గా వాడడం లేదన్నారు. క్రైమ్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు సెకండ్ టైం కూడా చాలా కీలకమని.. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఉన్నప్పుడు 15వేల నూతన వాహనాలను పోలీసులకు అందించారని గుర్తు చేశారు. ప్రతినెలా పోలీసులకు పోలీస్ స్టేషన్ అలవెన్స్ అందించారని.. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారన్నారు.



పోలీసుల ఆత్మగౌరవానికి భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులకు 30శాతం అదనంగా వేతనాలు పెంచారని.. రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్ డిటెక్షన్ రేట్‌లో తెలంగాణ బీహార్ రాష్ట్రాన్ని దాటిందని ఆరోపించారు. తెలంగాణ బతుకుదెరువును మారుస్తా అని చెప్పిన రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లిని మారుస్తా.. తెలంగాణ లోగోని మారుస్తా.. పోలీసు లోగోని మారుస్తా అని చెప్పడం తప్పా చేసిందేమీ లేదన్నారు. పోలీసు లోగోలను మార్చుడు కాదు పోలీసులకు అవసరమైన సాంకేతికతను నిధులను అందించాలని చురకలంటించారు.

**రేవంత్‌రెడ్డి తీరుతో పోలీసులకు ఇబ్బందులు..**

రేవంత్ రెడ్డి తీరుతో రాష్ట్రంలో పోలీసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. కేసీఆర్ ప్రభుత్వం 15 రోజుల టీఏ ఇస్తే.. రేవంత్ రెడ్డి దాన్ని ఏడు రోజులకు తగ్గించాడన్నారు. రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్స్‌కు మూడు క్వార్టర్ల సరెండర్ లీవులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు రూ.50వేల మెయింటెనెన్స్ డబ్బులు కేసీఆర్ ప్రభుత్వం అందించేదన్నారు. ఇప్పుడు ఆ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని.. స్టేషన్ అలవెన్స్ విడుదల కావాలంటే కూడా సీఐ సెక్రటేరియట్‌లో పైరవీ చేస్తే తప్ప వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రతినెలా జీవితంలో రూ.300 ఆరోగ్య భద్రత కోసం పోలీసులు కడితే ప్రైవేట్ ఆస్పత్రిలో కూడా వారికి వైద్యం అందించే అవకాశం ఉండదన్నారు. ఆరోగ్య భద్రత ఆరోగ్యశ్రీ కంటే అధ్వాన్నంగా మారిపోయిందన్నారు. ఆరోగ్య భద్రత కార్డుతో పోలీసులు ఆసుపత్రికి వెళ్తే బెడ్లు ఖాళీగా లేవని పంపిస్తున్నారన్నారు. ఆరోగ్య భద్రత కార్డు కింద రాష్ట్రంలో ఈ సంవత్సరం ఎంత మంది పోలీసులకు చికిత్స అందించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**బెనిఫిట్స్ ఇవ్వడం లేదు..**

రిటైర్డ్ అయిన పోలీసులకు రిటైర్మెంట్ డబ్బులు ప్రభుత్వం ఇవ్వడం లేదని.. హెూంగార్డ్‌లకు జీతం పెంచుతాం ఉద్యోగం పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఇచ్చే జీతం కూడా నెల పూర్తయితే గానీ రావడం లేదన్నారు. ఎయిర్ పోలీసింగ్ తెస్తా.. నేను పోలీస్ బిడ్డను అని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పాడన్నారు. తెలంగాణ స్పెషల్ పోలీసులు ఏక్ పోలీసు విధానం అమలు చేయమని అడిగినందుకు 38 మంది పోలీసులను సస్పెండ్ చేసి పదిమందిని ఉద్యోగాలను తొలగించారన్నారు. ఏక్ పోలీస్ ఏమైంది అని పోలీసుల పక్షాన రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నానని.. తొలగించిన పోలీసులను, సస్పెండ్ చేసిన పోలీసులను తిరిగి ఉద్యోగాలకు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. పోలీసుల సరెండర్ బిల్లులు, టీఏ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆరోగ్య భద్రత డబ్బులను కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

**అక్రమ కేసులు పెట్టిస్తోంది?**


రిటైర్మెంట్ అయిన పోలీసుల డబ్బులను కూడా వెంటనే విడుదల చేయాలని.. హెూంగార్డుల బేసిక్ పే పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2022లో 6,429 కేసులు రిజిస్టర్ అయ్యాయన్నారు. 2024లో సంగారెడ్డిలో 7,563 కేసులు రిజిస్టర్ అయ్యాయని.. కేవలం సంగారెడ్డి జిల్లాలోనే 1000 కేసులకు పైగా పెరిగాయన్నారు. పోలీసుల మీద ఒత్తిడి పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిస్తుందా..? బీఆర్ఎస్ కార్యకర్తల మీద, సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద కేసులు పెడుతున్నారా? సంగారెడ్డి జిల్లాలో అత్యాచారాలు 31 శాతం పెరిగాయన్నారు. 2022లో 70.. 2023లో 100 మంది మహిళలపై అత్యాచారం జరుగుతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 2024లో 131 అత్యాచారాలు జరిగాయన్నారు.

**ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం..**

మహిళలపై ఎందుకు నేరాలు పెరుగుతున్నాయని.. దొంగతనాలు 52శాతం సంగారెడ్డి జిల్లాలో జరిగాయన్నారు. 2023లో 420 ఉంటే.. 2024లో 634 దొంగతనాలు జరిగాయన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని.. హెూం మంత్రిత్వ శాఖను కూడా ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నాడని.. ఇది ముమ్మాటికి ముఖ్యమంత్రి వైఫల్యమేనన్నారు. గతంలో దేశానికి ఆదర్శంగా ఉన్న పోలీసులు ఈ రోజు ఎందుకు విఫలమయ్యారు? రేవంత్ రెడ్డి వచ్చినంక గంజాయి విచ్చలవిడిగా దొరుకుతున్నదని ఆరోపించారు. గుడుంబా గంజాయిలకు అడ్డగా మారిందని.. గంజాయి విషయంలో సంగారెడ్డిలో 2023లో 11 కేసులు ఉంటే సంగారెడ్డిలో ఈరోజు 34 కేసులు అయ్యాయన్నారు. ఈ లెక్కలు సంగారెడ్డి ఎస్పీ ప్రెస్ మీట్ పెట్టి చెప్పిన లెక్కలేనని.. తెలంగాణలో ప్రజల ధన మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

## శ్రీశైలం దేవస్థానం వద్ద రంగారెడ్డి జిల్లా వాసి ఆత్మహత్యాయత్నం..!

**హైదరాబాద్, జనవరి 1(నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండలం కర్రిపాడు గ్రామ వాసి యాలాల శ్వేత అనే మహిళ శ్రీశైల దేవస్థానం పరిధిలో ఆత్మహత్యాయత్నం చేసింది. భర్త శ్రీనివాసరెడ్డితో ఘర్షణ పడి ఆత్మహత్య చేసుకోవాలని భావించిన శ్వేత 2024 డిసెంబర్ 31న శ్రీశైలం దేవస్థానానికి వచ్చింది. శ్రీశైలంలోని రుద్రాక్ష మఠం సమీపంలో 11 నిద్ర మాత్రలు మింగింది. ఈ సంగతి తెలిసిన స్థానికులు శ్రీశైలం సీఐ ప్రసాదరావుకు సమాచారం ఇచ్చారు. సీఐ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ నానునాయక్, హెూంగార్డు ప్రసాద్ అక్కడికి చేరుకుని ఆమెను దేవస్థానం దవాఖానలో చేర్చి చికిత్స అందించారు. చివరకు ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించామని శ్రీశైలం సీఐ తెలిపారు.




# టాలెంట్ ఎవడి అబ్బా సొత్తు కాదు..

## బియ్యం గింజ సైజులో 2025 లోగో..



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పట్టణంకి చెందిన ప్రముఖ స్వర్మకారుడు కొత్తపల్లి రమేష్.. చిన్నతనం నుండే వంశపారపర్యంగా తమ పూర్వీకుల నుండి వచ్చిన కులవృత్తిని ఎంచుకున్నాడు రమేష్.. స్వర్ణకారుడిగా రాణిస్తూ వచ్చాడు. తాజాగా బియ్యం గింజంత సైజులో వెల్కమ్ 2025 అంటూ లోగో రూపొందించాడు. అది అందర్నీ ఎంతోగాను ఆకట్టుకుంది. మనం ఎప్పుడైన మనకు ఇష్టమైన వృత్తిలో కొనసాగాలి. లేదంటే మనం చేసే పనిని ఇష్టపడాలి. అప్పుడే మనం చేసే పనిలో క్రియేటివిటీ పెరుగుతుంది. తద్వారా అద్భుతాలను సృష్టించగలుగుతాం. అదే విషయాన్ని నిరూపించాడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పట్టణంకి చెందిన ప్రముఖ స్వర్మకారుడు కొత్తపల్లి రమేష్.. చిన్నతనం నుండే వంశపారపర్యంగా తమ పూర్వీకుల నుండి వచ్చిన కులవృత్తిని ఎంచుకున్నాడు రమేష్.. స్వర్ణకారుడిగా రాణిస్తూ వచ్చాడు. వృత్తి పట్ల అంకితభావం, ఆసక్తి పెంచుకోవటంతో ఇతని వృత్తి, ప్రవృత్తి ఒక్కటే అయ్యింది. వృత్తిలో క్రియేటివిటీ అందిపుచ్చుకున్నాడు. దీంతో స్వర్ణకారుడిగా వృత్తిని ప్రారంభించిన రమేష్ సూక్ష్మ శిల్పిగాను పేరు తెచ్చుకున్నాడు. తన చేతి నుండి అద్భుత కళాఖండాలను రూపొందిస్తున్నాడు. తాజాగా బియ్యం గింజంత సైజులో వెల్కమ్ 2025 అంటూ లోగో రూపొందించాడు. ఈ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2025 బంగారపు లోగోను తయారు చేసి శుభాకాంక్షలు తెలియజేశాడు. ఈ లోగో తయారు చేయడానికి సుమారు ఐదు గంటల సమయం పట్టినట్లుగా తెలియజేశారు. పలుచటి బంగారపు రేకు పైన కేవలం 0.30 మిల్లీ గ్రాముల బంగారాన్ని ఉపయోగించి తయారు చేసినట్లు రమేష్ తెలిపారు. దీని ఎత్తు కేవలం అర సెంటి మీటరు కాగా వెడల్పు అర సెంటీమీటర్‌గా తెలియజేశారు. రమేష్ క్రియేటివిటిని చూసినవారంతా ఫిదా అవుతున్నారు. ఆయన వృత్తి నైపుణ్యానికి అభినందిస్తున్నారు. కొత్తపల్లి రమేష్ ఆచారి గతంలోను పలు సూక్ష్మ కళా రూపాలను రూపొందించి అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అతను స్వర్ణరత్న, బ్రహ్మర్షి వంటి బిరుదులను పొందాడు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కాకాని చక్రపాణి



ఆధునిక తెలుగు కథా, నవలా సాహిత్యంలో తనదైన శైలిలో ప్రత్యేకతను సంతరించుకున్న రచయిత కాకాని చక్రపాణి. కథ, నవల, పరిశోధన, వ్యాసరచన అన్ని ప్రక్రియలలో అరుదైన, అసమాన ప్రావీణ్యం ఉన్న అతి తక్కువ మంది రచయితలలో కాకాని చక్రపాణి ఒకరు. ఆయన ఎన్నో నవలలు, వందలాది కథలు, విమర్శనా వ్యాసాలు రాశారు. కథలు, నవలలు, చరిత్ర గ్రంథాలు, ఇంగ్లీషు నుండి తెలుగులోకి, తెలుగు నుండి ఇంగ్లీషులోకి అలవోకగా అనువదించారు. మానవతే ప్రధాన ఇతివృత్తంగా... వ్యక్తుల మధ్య స్నేహం, దాంపత్య, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, చక్రపాణి లాగా చిత్రించిన రచయితలు బహు అరుదు. హాస్యం, వ్యంగ్యం, వాస్తవికత, మానవతా వాదంతో కూడుకొని ఉంటాయి ఆయన సృజనాత్మకత రచనలు. ఆధునిక తెలుగు కథా, నవలా సాహిత్యంలో చక్రపాణి పాత్రలు నేల విడిచి సాము చేయక, ఎంతో సుపరిచితాల నిపిస్తాయి. కాకాని చక్రపాణి గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో 1942, ఏప్రిల్ 26వ తేదీన శ్రీరాములు, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. మంగళ గిరి సి.కె.ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం ముగించి, ఉన్నత విద్యను గుంటూరులో కొనసాగించారు. హైదరాబాద్ లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాలలో సుదీర్ఘ కాలం ఆంగ్ల భాషా బోధకుకులుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. తెలుగు నవలా సాహిత్యంపై 'సోమర్సెట్ మామ్ ప్రభావం' అన్న అంశంపై పరిశోధన చేసి పిహెచ్.డి పట్టా పొందారు. రాజశేఖర చరిత్ర, అల్ప జీవి, మైదానం, చివరికి మిగిలేది, అసమర్థుని జీవయాత్ర వంటి గొప్ప తెలుగు నవలల్ని కాకాని చక్రపాణి ఆంగ్లంలోకి అనువదించారు.

భారతీయ కథాభారతి అనే గ్రంథంలో కాకాని చక్రపాణి అస్సామీ, ఉర్దూ, ఒడియా, కన్నడం, కశ్మీరీ, కొంకిణి, గుజరాతీ, డోగ్రీ, తమిళం, నేపాలీ, పంజాబీ, బెంగాలీ, భారతీయ ఆంగ్లం, మణిపురి, మరాఠీ, మలయాళం, మైథిలీ, రాజస్థానీ, సంస్కృతం, సింధీ, హిందీ భారతీయ భాషల్లోని ప్రముఖ కథకుల కథలకు తెలుగు అనువాదం చేశారు. పోలీసు పంచాయితీ, పిచ్చివాళ్లు ఇదీ స్నేహమే, గుమ్మటం, శానటోరియం, సంస్కరణ, ఓ హెన్రీ కానుకలు, ఆపద్బాంధవుడు, తాడుముక్క, నేరం చేసినవాడు, నౌకాయానం, అద్భుతం తదితర అనువాద రచనలు వివిధ పత్రికలలో ప్రచురింప జేశారు. వేగుచుక్క, ఏడడుగులు, గోరంత దీపం, నూరు శిశిరాలు ది ఘోస్ట్, నువ్వు నాకొద్దు, నిప్పు, జోధలో శీల పరీక్ష, మహానగరంలో మాఫియా, కాటేసిన అనృతం, అగ్నితీర్థం తదితర నవలలు రాశారు. థ్రిల్లింత, పతిత పావని, మనిషి, నివురు లాంటి కథా సంపుటాలు వెలువరించారు. రాజశేఖర చరిత్ర, చివరికి మిగిలేది, మైదానం, అల్పజీవి ఇంగ్లీషులోకి అనువాదం చేశారు.ఆయన సిద్ధాంత గ్రంథం ... సాహిత్య ప్రభావం. సాహిత్య ప్రభావపు భిన్నకోణాలపై తెలుగులో వెలువడిన తొలి సిద్ధాంత గ్రంథం. "తెలుగు నవలా సాహిత్యంపై సోమర్‌సెట్ మామ్ ప్రభావం" అన్నఅంశంపై పరిశోధన చేసారు. ఆ పరిశోధనలో భాగంగానే మామ్ రాసిన "ఆఫ్ హ్యూమన్ బాండేజ్" నవలను అనువదించారు. కాకాణి చక్రపాణి, అత్యుత్తమ పరిశోధకులలో ఒకరు. మధ్య యుగ ఆంధ్ర దేశం, గాంధీ అనంతర భారత దేశం, కుతుబ్ షాహీలు వంటి గ్రంథాలకు సహ రచయితగా వ్యవహరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య చరిత్రను అద్భుతంగా చెప్పిన గ్రంథం 'గాంధీ అనంతర భారతదేశం'. కుతుబ్ షాహీల గ్రంథంలో 16, 17 శతాబ్దా లలో గోల్కొండ రాజధానిగా ఆంధ్ర దేశాన్ని పరిపాలించిన కుతుబ్ షాహీ చక్రవర్తుల కాలపు రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక వర్ణచిత్రాన్ని చక్రపాణి అద్భుతంగా చిత్రించారు. ఆంధ్రభూమి దినపత్రికలో చాలా సంవత్సారాలు "కథలు - కాకర కాయలు" అనే శీర్షిక నిర్వహిం చారు. క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ తమ 75వ యేట 2017, జనవరి 2వ తేదీన మరణించారు.

# విలక్షణ నటుడు తుత్తి సుబ్రహ్మణ్యం

తుత్తి పదంతో చిరపరిచితులై, తెలుగు చలనచిత్ర సీమలో ఎ.వి.ఎస్ గా పిలువబడే ఆమంచి వెంకట సుబ్రహ్మణ్యం (జనవరి 2, 1957 - నవంబర్ 8, 2013) తెలుగు సినిమా హాస్యనటుడు, రచయిత, దర్శకులు, నిర్మాత, రచయిత, రాజకీయ నాయకుడు, మిమిక్రీ కళాకారుడు, జర్నలిస్టు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతి నిధిగా పనిచేశారు. ఎ. వి. ఎస్ గుంటూరు జిల్లా తెనాలిలో 1957, జనవరి 2 న వీర రాఘవయ్య, శివ కామేశ్వరి దంపతులకు జన్మించాడు. వీఎస్ఆర్ కళాశాలలో డిగ్రీ పూర్తిచేశాడు. కాలేజీ రోజుల్లోనే రంగస్థల ప్రవేశం చేశాడు. ఆ కళాశాల లెక్చరర్ నఫీజుద్దిన్ /ఎం.డి.సౌజన్య రాసిన నాటకాల్లో ఏవీఎస్ నటిస్తుండేవాడు. రసమయి సంస్థను రూపొందించి నవరస ప్రదర్శనలు ఏర్పాటు చేశాడు. ఆ తరువాత మిమిక్రీ కళాకారునిగా, పత్రికా రంగంలో మంచి జర్నలిస్టుగా పేరు తెచ్చుకున్నాడు. లలిత కళా సమాఖ్య పేరిట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖుల సహకారంతో చిత్ర పరిశ్రమ, కళారంగంలోని మహా మహులతో ప్రదర్శనలు ఏర్పాటు చేసి సత్కారాలు, సన్మా నాలు నిర్వహిస్తుండేవాడు. శారద కళాపీఠం, నాగకళామందిర్ వంటి విఖ్యాత సంస్థలతో పలు నాటక ప్రదర్శనలు ఇప్పించాడు. ఈ క్రమంలో పరిచయమైన దర్శకుడు బాపు "మిస్టర్ పెళ్ళాం" సినిమాలో మంచి పాత్ర ఇచ్చి ప్రోత్సహిం చాడు. మొదటి సినిమాతోనే రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు అందు కున్నాడు. ఆంధ్రజ్యోతిలో పాత్రికేయుడుగా కేరీర్ ప్రారంభించిన ఏవీఎస్ మిస్టర్ పెళ్లాం సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. ఏవీఎస్ నటించిన ఆఖరి చిత్రం పవిత్ర. 19 ఏళ్లలో ఏవీఎస్ 500 చిత్రాల్లో నటించాడు. అంకుల్ సినిమాతో ఆయన నిర్మాతగా కూడా మారాడు. సూపర్ హీరోస్ చిత్రం ద్వారా దర్శకుడుగా మారిన ఏవీఎస్ నాలుగు సినిమాలకు దర్శకత్వం వహించాడు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మా జనరల్ సెక్రటరీగా మూడు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఏవీఎస్‌కు 1980లో ఆశాకిరణ్మయితో వివాహం జరిగింది. తెనాలిలో స్టేజి కార్యక్రమాల్లో పరిచయం కావడంతో ఆమెను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఎన్టీఆర్ నిర్మించిన 'శ్రీనాథ కవిసార్వభౌముడు'లో నటించి నప్పటికీ 'మిస్టర్ పెళ్లాం' ముందుగా విడుదలైంది. ఈ రెండు సినిమా లకూ బాపు దర్శకత్వం వహించడం విశేషం. తన మొదటి చిత్రానికే నంది అవార్డు సొంతం చేసు కున్నాడు. 'మిస్టర్ పెళ్లాం' ఘన విజయం సాధించడంతో ఏవిఎస్ నట జీవితం అనుకోని మలుపు తిరిగింది. హాస్య నటుడిగా, క్యారెక్టర్ యాక్టర్‌గా సుమారు 500 సినిమాల్లో నటించారు. 'మిస్టర్ పెళ్లాం'లో 'తుత్తి' పదంతో ఆయన పేరు తెలుగు ప్రేక్షకులకు చిరపరిచితమైంది. 'సూపర్ హీరోస్', 'ఓరి నీ ప్రేమ బంగారం కానూ', 'రూమ్ మేట్స్', 'అంకుల్', 'కోతిమూక' సినిమాలకు ఆయన దర్శకత్వం వహించాడు. కొన్ని సినిమాల్లో ప్రతినాయక తరహా పాత్రల్లోనూ మెప్పించాడు. మాయలోడు, మేడమ్, ఆమె, శభమస్తు, ఓహో నా పెళ్లంట, ధర్మ చక్రం, మా విడాకులు 'శుభలగ్నం', 'యమలీల', 'సమరసింహారెడ్డి', 'ఇంద్ర', 'కంటే కూతుర్నే కను', 'వినోదం' వంటి అనేక సినిమాల్లో తనదైన శైలిలో నటించి ప్రేక్షక జన హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. టీవీ నటుడిగా, వ్యాఖ్యాతగానూ రాణించాడు. ఎ.వి.ఎస్ తన నటన ప్రతిభకు పలు ప్రభుత్వ, ప్రైవేట్ బహుమతులు అందుకున్నాడు. అంకుల్ , ఓరి నీ ప్రేమ బంగారం కానూ అనే రెండు సినిమాలు నిర్మించాడు. చిన్ననాడు కలిసి చదువుకున్న మిత్రులను ,చదువు చెప్పిన గురువులను, నటనకు ఓనమాలు దిద్దిన మార్గదర్శకులను ఆయన ప్రతి వేదికపైనా స్మరించుకునే వాడు. తెనాలికి రాష్ట్రానికి కళల రాజధానిగా గుర్తింపు తేవాలని ఆయన తపన పడ్డాడు. ఎన్నో వేదికల పై తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాడు. రాష్ట్రంలో నగరాలకే పరిమితమైన అంతర్జా తీయ ఫిలిం ఫెస్టివల్ పండుగను అత్యంత వైభవంగా తెనాలిలో జరిపేందుకు ఏవీఎస్ చేసిన కృషి మరువలేనిది. చలన చిత్ర పరిశ్రమకు చెందిన ఉద్దండులను రప్పించి ఆంధ్రా ప్యారిస్ గొప్పతనాన్ని చాటాడు. కళాతపస్వి కె.విశ్వనాథ్, నటులు మురళీ మోహన్ తదితరులకు బొల్లిముంత శివరామకృష్ణ స్మారక కళా పురస్కారాన్ని అంద జేయడంలో భాగస్వామి అయి నాడు. రంగస్థల నటునిగా, మిమిక్రీ కళాకారునిగా తన జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలను చవిచూసిన ఏవీఎస్ కళాకారులను ప్రోత్స హిస్తూ ముందుకు నడిపించాడు. వివేకా విద్యా సంస్థలు, గ్లోబల్ ఆసుపత్రితో కలిసి రెండుసార్లు మెగా వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి ఉచిత వైద్య సేవలు అందచేశాడు. పట్టణంలో ఓపెన్ ఆడిటోరియం నిర్మించాలని కలలు కన్నాడు. 'తుత్తి' మ్యానరిజం చేసిన, ఘటోత్కచుడు సినిమాలో 'రంగుపడుద్ది', శుభలగ్నం సినిమాలో 'గాలి కన పడుతుందా' వంటి డైలాగులతో ఆయన ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు. తెనాలిలో ఉదయం పత్రికలో రిపోర్టరుగా చేరాడు. ఆ తరువాత ఒంగోలులో స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేశాడు. విజయవాడలో ఆంధ్ర జ్యోతి పత్రికలో సబ్ ఎడిటర్‌గా, ఇన్‌చార్జిగా పనిచేసే దశలో చిత్ర పరిశ్రమకు వెళ్లాడు. అదే ఆయనకు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. దాదాపు 500 సినిమాల్లో నటించి హాస్య నటుడిగా పేరు సంపాదిం చాడు. నిర్మాతగా అంకుల్, దర్శకు నిగా సూపర్ హీరోస్, కోతిమూకలు సినిమాలు నిర్మించాడు. పౌరాణిక సినిమాల్లో శకుని, నారదుని పాత్ర ల్లోనూ నటించాడు. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా పని చేశాడు. సినీనటుడు బ్రహ్మానందం ఆయన మంచి స్నేహితులు. ఆయన స్థాయికి చేరుకోవాలని లక్ష్యం ఉండేదని, నటుడు కమలహాసన్, కమేడియన్ నగేష్ అంటే తనకు ఇష్టమని పలు సందర్భాల్లో ఏవీఎస్ చెపుతుండేవాడు. చిన్నబ్బాయి, దాసన్నా , బ్రహ్మ లోకం టు యమలోకం వయా భూలోకం, పవిత్ర , ఆలస్యం అమృతం, దేనికైనా రేడీ లక్కీ, తూనీగ తూనీగ, శుభప్రదం, ఝుమ్మంది నాదం, ఆలస్యం అమృతం, బెండు అప్పారావు, కింగ్ యమగోల మళ్ళీ మొదలైంది, మధుమాసం, గొడవ, బంగారం, శ్రీరామదాసు, జై చిరంజీవ, మహా నంది, వీరి వీరి గుమ్మడి పండు, రాధా గోపాళం, సంక్రాంతి, అదిరిందయ్యా చంద్రం, శివశంకర్, వెంకీ, దొంగ దొంగది, ఆయుధం, గంగోత్రి, శివమణి, విజయం, ఎంత బావుందో, ముత్యం, ఆవారాగాడు, జాబిలమ్మ పెళ్ళి తదితర చిత్రాలలో విభిన్న పాత్రలలో రాణించాడు. మొదటి సినిమా మిస్టర్ పెళ్ళాం (1993) లో నంది ఉత్తమ హాస్య నటుడు, కోతి మూక చిత్రానికి ఉత్తమ నంది ఉత్తమ కథా రచయితగా, అంకుల్ చిత్రానికి ఉత్తమ నంది ఉత్తమ సహాయ నటులుగా పురస్కారాలు అందు కున్నాడు.

## సేవా నిరతికి ప్రతిరూపం
# కల్లూరి చంద్రమౌళి



భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన కల్లూరి చంద్రమౌళి, ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం. స్వదేశీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన, స్వతంత్ర భారత నిర్మాణానికి తన సేవలతో సహకరించారు. జీవితాంతం ప్రజల సేవ కోసం కృషి చేసిన ఈ మహనీయుని జీవిత విశేషాలను వివరంగా పరిశీలిద్దాం.(జీవిత ప్రాథమిక విషయాలు... కల్లూరి చంద్రమౌళి ఆంధ్రప్రదేశ్‌లో ఒక సాధారణ కుటుంబంలో 1898 నవంబర్ 15న జన్మించారు. చిన్నతనంలోనే దేశభక్తి భావాలు కలిగిన వ్యక్తిగా అభివృద్ధి చెందారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం, మహాత్మా గాంధీ మార్గదర్శకత్వం ఆయన జీవితానికి పునాదిగా నిలిచింది. గాంధీజీ చూపిన ఆహింసా సిద్ధాంతం, స్వాతంత్ర్య సమర పద్ధతులు చంద్రమౌళి ఆలోచనలకు ప్రేరణగా మారాయి.

స్వాతంత్ర్య పోరాటంలో పాత్ర... భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసిన ప్రముఖ నేతల్లో కల్లూరి చంద్రమౌళి ఒకరు. సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం: చంద్రమౌళి, సైమన్ కమిషన్ భారత ప్రజలకు అవసరం లేదని నిరసన తెలిపారు. ఉప్పు సత్యాగ్రహం: గాంధీజీ పిలుపుతో చంద్రమౌళి ఈ ఉద్యమంలో పాల్గొని ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు. విదేశీ వస్త్ర బహిష్కరణ: విదేశీ వస్త్రాల వినియోగాన్ని వ్యతిరేకించి స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించారు. శాసన ఉల్లంఘన ఉద్యమం: స్వాతంత్ర్య సాధన కోసం చట్టాలను ఉల్లంఘించి ప్రజలలో చైతన్యం నింపారు. ఈ ఉద్యమాల కారణంగా ఆయన అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు. తన సంకల్పం క్షీణించకుండా, ప్రతి సారి మరింత దృఢంగా పోరాడారు. స్వాతంత్ర్యం అనంతర రాజకీయ జీవితం...భారత స్వాతంత్ర్యం సాధించిన తర్వాత చంద్రమౌళి రాజకీయాల్లో ప్రవేశించి ప్రజల సేవకు అంకితమయ్యారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశారు. నిరక్షరాస్యతను నివారించేందుకు విద్యా కార్యక్రమాలు చేపట్టారు. హరిజనుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారు. సంయుక్త మద్రాసు రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ మూడింటిలో మంత్రిపదవి నిర్వహించారు. దేవాదాయ శాఖా మంత్రిగా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షునిగా పనిచేశారు. సమగ్ర పంచాయితీ రాజ్ చట్టం మొదటిసారి రూపొందించి మద్రాసు శాసన సభలో అమోదింపజేసిన వ్యక్తి. శ్రీశైలం, భద్రాచలం దేవాలయాల జీర్ణోద్ధరణ గావించారు.

భూదాన ఉద్యమంలో పాత్ర... వినోభా భావే ప్రారంభించిన భూదాన ఉద్యమానికి కల్లూరి చంద్రమౌళి మద్దతు తెలిపారు. తాను స్వంతంగా భూమి దానం చేసి ఇతరులను కూడా భూదానానికి ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని రైతులకు భూమి అందించే ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు.

స్వాతంత్ర్య సైనిక్ సమ్మాన్... కల్లూరి చంద్రమౌళి చేసిన విశేష సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకు “స్వాతంత్ర్య సైనిక్ సమ్మాన్” పురస్కారం అందించింది. ఇది ఆయన త్యాగాలకు గౌరవ సూచకంగా నిలిచింది.

మరణం... కల్లూరి చంద్రమౌళి 1992 జనవరి 2న మరణించారు. తన చివరి రోజుల వరకు ప్రజల సేవలోనే ఉంటూ, సమాజానికి అనేక స్ఫూర్తిదాయక కార్యక్రమాలు అందించారు. ఆయన మరణించినప్పటికీ, తన సేవా గాథలతో భారతదేశ చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారు. కల్లూరి చంద్రమౌళి జీవితం త్యాగం, నిబద్ధత, దేశసేవ అసమానం. భారత స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలలో చేసిన కృషి, స్వాతంత్ర్యం తరువాత సామాజిక సేవలో ఆయన చూపిన నిబద్ధత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర ఇవన్నీ భారత చరిత్రకు ఓ వెలుగు రేఖగా నిలిచాయి. తన ఆదర్శాలతో యువతకు నిరంతరం ప్రేరణనిచ్చే కల్లూరి చంద్రమౌళి వంటి మహనీయుల జీవితం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది.

# త్యాగానికి ప్రతిరూపం బత్తిని మొగిలయ్య



బత్తిని మొగిలయ్య గౌడ్ ఓరు గల్లుకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడి అమరుడైన వీరుడు. బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోట నివాసి. తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్... చెన్నమ్మ, మల్లయ్య దంపతుల ఐదవ సంతానంగా ఆ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. మొగి లయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగి లయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు. అన్న రామస్వామి, భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదులతో కలిసి కాంగ్రెస్, ఆర్య సమాజ్ సమావేశాలకు వెళ్లేవాడు, అన్నదమ్ములు అన్ని విషయాలలో తోడుగా ఉంటూ, గౌడ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కుతూ వ్యవ సాయం చేసేవారు. గౌడ్ ల పరిస్థితి చాల దుర్భరంగా ఉండే నాటి పరిస్థితులలో, నిజాం ప్రభువు కల్లు మీద, తాడిచెట్ల మీద పన్నులు వసూలు చేయడాన్ని, పన్నులు కట్టని గౌడులకు విధించే శిక్షలను ఆయన జీర్ణించుకునే వాడు కాదు. నిజాం పోలీసులన్నా, రజాకార్లన్నా ఆయనకు తీవ్ర వ్యతిరేకత ఉండేది. స్వతంత్ర అభిలాషను విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీ యాంధ్ర మహాసభలు 1946లో వరంగల్ లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగుర వేయాలనేది సభల ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించబడింది. జెండా ఎత్తడం అంటే దెబ్బలకు, జైలుశిక్షకు, మరణానికి వెరవ కుండా చేసే సాహసోపేత కార్య క్రమమే. వరంగల్ కోటలో దేశభక్తి ప్రేరితులు అయిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్, సంగరబోయిన కనకయ్య, సంగరబోయిన మల్లయ్య, నరిమెట్ల రామస్వామి, వడ్లకొండ ముత్తయ్య, పోశాల కనుకయ్య, ఆరెల్లి బుచ్చయ్య తదితరులు జెండా వందన కార్య క్రమాలను కోట ప్రజల సమక్షంలో నిర్వహించే వారు. స్టేట్ కాంగ్రెస్, కార్యకర్తలందరికి రహస్యంగా నైనా జెండా ఎగుర వేయాలనే ఆదేశా లిచ్చింది. స్టేట్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం వరంగల్ లోని చైతన్యం కలిగిన యువకులు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యసమాజ్ కార్యకర్తలు వరంగల్ కోటలో జెండా ఎగుర వేసే వారు. 11 ఆగస్టు 1946 ఆదివారం రోజు ఉదయం7.30 గంటలకు వరంగల్ తూర్పు కోటలో జెండా ఎగుర వేయడానికి వరంగల్, హన్మకొండ నుండి వచ్చి, కాంగ్రెస్ నాయకులు యం.యస్. రాజలింగం, టి.హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తి, మదూరి రాజలింగం, బత్తిని సోదరులు కలిసి కార్య క్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హయగ్రీవాచారి జెండాను ఎగురవేయగా, త్రివర్ణ పతాకం వందనం చేసి పిల్లలు పెద్ద లంతా జై కొట్టారు. అప్పుడే సుమారు రెండు వందల మంది రజాకార్లు, వారి అనుయాయులు మారణా యుధాలతో ఖాసీం షరీఫ్ అనే రజాకార్ నాయకుని అధ్వ ర్యంలో, జెండా ఎత్తిన నాయకులను చంపడానికి నిజాం అనుకూల నినాదాలను చేస్తూ జెండా ఎత్తిన ప్రాంతానికి చేరుకున్నారు. ఎగిరిన జెండాను చూసి, కోపం కట్టలు తెంచుకున్న రజాకార్లు, జెండాను దించి తొక్కి, తగలబెట్టి, అంతా కలిసి బత్తిని రామస్వామి గౌడ్ ఇంటి వైపు అరుస్తూ, తిడుతూ వెళ్ళారు. జెండా ఎత్తిన ప్రధాన నాయకులైన హయగ్రీవ చారి, భూపతి కృష్ణమూర్తి, పంచాయతి హవల్దారు కె.సమ్మయ్య, వెంకట్రాం నర్సయ్య, యం.యస్.రాజలింగం వీరందరూ బత్తిని రామస్వామి ఇంట్లో కూడి, భవిష్యత్తు జెండా వందన కాంగ్రెస్ కార్యక్రమాల గురించి చర్చించు కుంటున్నారు. ఆ ఇంటి చుట్టూ మోహరించిన రజాకార్లు ఇంట్లోకి వెళ్ళి వాళ్లను చంపే ప్రయత్నం చేసారు. లోపల ఉన్న భూపతి కృష్ణమూర్తి కాంపౌం డ్ కు గొళ్లెం పెట్టగా, రజాకార్లు రాళ్ళతో ఇంట్లోని వాళ్ళ మీద దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి, జెండా ఎత్తిన నాయకులందరిని చంపాలని చూసారు. జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మొగిలయ్య, అనంతరం తాళ్లెక్క డానికి తాటి వనానికి వెళ్లాడు. మొగిలయ్య భార్య లచ్చువ్వ 15 రోజుల బాలింత, పురిటి బిడ్డతో మంచంపై ఉంది. మొగిలయ్య భార్య లచ్చువ్వ, తల్లి చెన్నమ్మ ఈ దాడితో భీతిల్లి పోయారు. శని గారం పుల్లయ్య అనే ఆర్యసమాజ్ కార్యకర్త తాటి వనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. దాడి గురించి విన్న మొగిలయ్య ఒక్క క్షణం నిశ్చేష్టుడై, మరుక్షణం తన ఇంటివైపు పరుగు తీసాడు. ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయేట్టుగా ఉందని భావించి, తన ఇంటి వెనుక దర్వాజా నుండి రజాకార్ల కంటబడకుండ ఇంట్లోకి వెళ్ళి, మెరుపు వేగంతో ఇంటి సూరు లోని పదునైన కత్తిని తీసి, మెరుపులా రజాకార్ల మూకపై పడి యుద్ధం మొదలు పెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో సహా, రజాకార్లంతా చీమల పుట్ట చెదిరి నట్లుగా చెదిరి పోయారు. రజాకార్లు తిరిగి మొగిలయ్య పై మూకుమ్మడిగా రెండవ మారు దాడికి పాల్పడ్డారు. రెండవసారీ మొగిలయ్య వారిని తరిమివేశాడు, కానీ మూడవసారి దాడిలో ఖాసీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య వైపు వస్తున్నప్పుడు, మొగిలయ్య తన శత్రువును నరకడానికి తన ఎత్తిన కత్తిని తన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా భావించిన షరీఫ్ తన బల్లెంతో మొగిలయ్య గుండెల మీద పొడిచాడు. అలా రజాకార్ల మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడైనాడు. మొగిలయ్యను చంపిన ఖాసీం షరీఫ్ ని అతని అనుయాయులు, తమ భుజాలపై మోస్తూ ఇప్పటి వరంగల్ చౌరస్తాకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అప్పటి వరంగల్ తాలుకా దార్ (కలెక్టర్) అబ్దుల్ మొహిత్ మిల్ ఎదురేగి, హంతకు డైన ఖాసీం షరీఫ్ కు పూలమాల వేసి ఆలింగనం చేసుకున్నాడు. జెండా ఎత్తిన నాయకులకు ప్రాణభిక్ష పెట్టి, త్యాగనిరతి కి ప్రతిరూపంగా నిలిచి, 25 సంవత్సరాల వయస్సులోనే అమరుడైన నిష్కళంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య స్మృతి చిరస్మర ణీయంగా మిగిలి పోవాలని వరంగల్ నడిబొడ్డున గల జె.పి.ఎన్ రోడ్ లో 1954 లో మొగిలయ్య స్మారక భవనాన్ని ప్రజలు ఏర్పాటు చేసారు.

# బొకేలు, శాలువాలకి బదులు కూరగాయలు..

**శ్రీకాకుళం:** శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామానికి కూడా బుధవారం పండగ వాతావరణం వచ్చింది. మారుమూల గ్రామమైన నిమ్మాడలో కొత్త సంవత్సరం శోభ కొట్టొచ్చినట్టు కనిపించింది. దీనికి కారణం నిమ్మాడ రాజకీయ నేపథ్యం ఉన్న కింజరాపు కుటుంభం స్వగ్రామం కావడమే. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల స్వస్థలం కావడంతో బుధవారం నిమ్మాడలో సందడి నెలకొంది. తమను కలిసేందుకు వచ్చిన వారి కోసం బుధవారం తన బాబాయి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అయిన అచ్చెన్నాయుడుతో కలిసి రామ్మోహన్ నాయుడు నిమ్మాడలోనే అందుబాటులో ఉన్నారు. దీంతో కేంద్ర, రాష్ట్ర మంత్రులిద్దరికి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, కార్యకర్తలు, అభిమానులు నిమ్మాడకు భారీగా తరలివచ్చారు. అయితే నూతన సంవత్సర వేడుకలను మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెంనాయుడు నిమ్మాడలో వినూత్నంగా మంచి సందేశాన్ని ఇచ్చేలా జరుపుకొన్నారు. తమను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారి నుంచి పూలు, పూలబొకేలు, శాలువాలకు బదులుగా పుస్తకాలు, పెన్నులు, మొక్కలు, కూరగాయలు మాత్రమే మంత్రులు స్వీకరించారు. కేవలం అలాంటివి మాత్రమే స్వీకరించటం వల్ల వాటికి పునర్వినియోగానికి అవకాశం ఉండటంతో పాటు, పర్యావరణానికి హాని ఉండదన్నది మంత్రుల భావన. అలా వచ్చిన పుస్తకాలు, పెన్నులు, కూరగాయలు విద్యార్థులు చదువుకోడానికి, పేదల ఆకలి తీర్చడానికి ఉపయోగపడతాయన్నది వారి ఆలోచన. అందుకే కొత్త సంవత్సరం సందర్భంగా తమను కలిసేందుకు వచ్చేవారెవరైన తెస్తే పేద విద్యార్థులకు పనికి వచ్చే నోట్ పుస్తకాలు, పెన్నులు తెండి కానీ బొకేలు, శాలువాలు వంటివి తేవొద్దని మంత్రి అచ్చెన్నాయుడు రెండురోజుల ముందే పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మంత్రి అచ్చెన్నాయుడు పిలుపుకు ప్రజల నుండి మంచి స్పందనే లభించింది. మంత్రులను కలిసేందుకు వచ్చిన అధికారులు, ప్రముఖులే కాదు సామాన్య గ్రామీణులు, సాధారణ కార్యకర్తలు సైతం నోట్ బుక్స్,పెన్నులు, కూరగాయలను తేవటం విశేషం. దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ప్రారంభించిన ఆనవాయితీని కొనసాగిస్తూ.. ఉదయాన్నే కుటుంబ సభ్యులు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) కింజరాపు ప్రభాకర్‌లతో కలిసి తమ నివాసంలో పూజలు చేశారు.

## పెనుబల్లి బిసి కాలనీలో దొంగల బీభత్సం
## పలు ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డ దొంగలు

**ఖమ్మం:** జిల్లాలోని పెనుబల్లి మండలం బిసి కాలనీలో దొంగలు మంగళవారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. జనసంచారం మధ్య జరిగిన ఈ దొంగతనం కలకలం రేపింది. వరుసగా మూడు ఇళ్ళలో చోరీకి పాల్పడిన దుండగులు 25 గ్రాముల బంగారం, 38 వేల రూపాయల నగదు, ఓ మొబైల్ ను అపహరించారు. ఈ సంఘటనతో కాలనీ వాసులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. దొంగతనం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరి కూడా లేకపోవడం దొంగలకు సులభంగా పని చేసింది. కాలనీలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అర్ధరాత్రి చాలా మంది ప్రజలు బయట ఉండటంతో ఈ దొంగతనం జరిగినది. అయితే కేవలం కొద్దిసేపటికే విషయం బయటకు వెలుగు చూసింది. దొంగలు ఎటు పారిపోయారు అనేది అర్థంకాకపోవడంతో, కాలనీ వాసులు పోలీసులకు సమాచారమిచ్చారు. కాలనీ వాసులు సమాచారం అందించి ఆ తర్వాత పోలీసుల సహకారంతో విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, కాలనీలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని వారు చెప్పారు. కాలనీ వాసులు ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ప్రాంతంలో పోలీస్ పహారా ఉన్నా, ఇలాంటి ఘటనలు సంభవించడంతో భయభ్రాంతులకు లోనవుతున్నారు. పోలీసులు దొంగలను త్వరగా పట్టుకోవాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

## అపహరణకు గురైన వ్యాపారవేత్త హత్య

**హైదరాబాద్,:** హైదరాబాద్ పంజాగుట్టలో అపహరణకు గురైన వ్యాపారవేత్త విష్ణురూపాని హత్యకు గురయ్యాడు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. డిసెంబరు 29న పంజాగుట్టలో విష్ణురూపాని అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎస్ఆర్ నగర్‌లోని బుద్ధనగర్‌లో ఓ గది నుంచి దుర్వాసన వస్తుండటంతో బుధవారం స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించగా.. గదిలో విష్ణురూపాని మృతదేహం పడి ఉంది. గదికి బయట నుంచి తాళం వేసి ఉండటంతో హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## బోరుబావి నుంచి బాలిక వెలికితీత

### పదిరోజుల తరవాత ఎట్టకేలకు ఆపరేషన్ సక్సెస్

**జయపుర:** రాజస్థాన్‌లోని కోర్‌పుత్లీ జిల్లాలో ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిన బాలికను అధికారులు.. 10రోజుల తర్వాత ఎట్టకేలకు చిన్నారిని వెలికితీశారు. అనంతరం ఆసుపత్రికి తరలించారు. అయితే, చిన్నారి ప్రస్తుత పరిస్థితిపై అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కోర్‌పుత్లీ జిల్లాలోని కిరాట్‌పుర గ్రామానికి చెందిన మూడేళ్ల చేతన డిసెంబరు 23న తన తండ్రితో కలిసి పొలానికి వెళ్లింది. అక్కడ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి భారీ ఆపరేషన్ చేపట్టారు. తొలుత హుకప్‌టెక్నిక్‌తో చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. సఫలం కాకపోవడంతో బోరుబావికి సమాంతరంగా సొరంగాన్ని తవ్వారు. ర్యాట్‌హోల్ మైనర్స్‌ను రంగంలో దించారు. పొలింగ్ మిషన్‌తో బోర్‌వెల్‌కు సమాంతరంగా 170 అడుగుల సొరంగాన్ని తవ్వారు. ఆమెను చేరుకునే మార్గంలో పెద్ద బండరాయి అడ్డుగా ఉండటంతో ఆపరేషన్‌కు ఆటంకం ఏర్పడిరది. ఇదే సమయంలో పైప్‌ల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంపించడంతోపాటు.. కెమెరాల్లో బాలిక కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. చివరకు 10రోజుల తర్వాత చిన్నారని బయటకు తీసుకువచ్చారు.

### మిడ్జిల్ మండల కేంద్రంలో దుర్ఘటన

### ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మహిళ సజీవ దహనం

మహబూబ్‌నగం : ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో ఓ మహిళ సజీవ దహనమైన సంఘటన కలకలం రేపింది. మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండల కేంద్రంలో ఘటన చోటుచేసుకుంది. బుధవారం తెల్లవారుజామున కొత్త సంవత్సరం రోజునే ఈ ఘటన జరగడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన తుప్పుడ యాదమ్మ (55) కూతురు నాగమ్మతో కలిసి గత కొంతకాలంగా రేకుల ఇంట్లోనే నివాసం ఉంటోంది. నాగమ్మకు ఆరోగ్యం బాగలేక గత రెండు రోజులుగా పక్కనే ఉన్న తమ్ముడు తిరుపతయ్య ఇంట్లో ఉంది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న యాదమ్మ మంగళవారం అర్ధరాత్రి దాటాక రేకుల షెడ్డులోని స్విచ్ బోర్డులో షార్ట్ సర్క్యూట్‌తోచెలరేగిన మంటలు దుప్పట్లకు అంటుకుని ఇంట్లో విపరీతంగా మంటలు చెలరేగాయి. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న యాదమ్మ నిద్రలో తప్పించుకోలేక ఆ మంటల్లో సజీవదహనమైంది. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఇంటి నుండి పొగలు రావడం చూసిన చుట్టుపక్కలవారు యాదమ్మ కొడుకు తిరుపతయ్యకు సమాచారం ఇవ్వగా మంటలను ఆర్పి చూసేసరికి అప్పటికే తల్లి పూర్తిగా కాలిపోయి ఉంది. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



హైదరాబాద్:ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటల సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.

## రాచకొండ పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

### దాదాపు 619 కేసులు నమోదు



**హైదరాబాద్,:** దేశ వ్యాప్తంగా న్యూఇయర్ సంబరాలు అంబరాన్ని అంటాయి. న్యూఇయర్ సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూఇయర్ వేడుకల్లో నో ఆల్కహాల్ అంటూ పోలీసులు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తాగి వాహనాలు నడిపిన వారి పనిపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు సేవించిన వారిని పట్టుకున్నారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. పెద్ద సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు పోలీసులు. బుదవారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సేవించిన అనేక మంది పోలీసులకు చిక్కారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. మరోవైపు పంజాగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు పెద్ద షాకే తగిలింది. వెంగల్‌రావు పార్క్ వద్ద మద్యం సేవించి వెళుతుండగా ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తికి బ్రీత్ ఎన్‌లైజర్ టెస్ట్ నిర్వహించగా.. అందులో వచ్చిన సంఖ్య చూసి పోలీసులు అవాక్కయ్యారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో 550 రీడిరగ్ నమోదు అయ్యింది. 550 ఆల్కహాల్ రీడిరగ్ రావడంతో ఆశ్చపోవడం పోలీసుల వంతైంది. వెంటనే ఆ వ్యక్తిపై కాప్స్ కేసు నమోదు చేశారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికి 550 పాయింట్స్ వచ్చిన ఆ వ్యక్తి మాత్రం.. తాను రేవంత్ అన్న తాలూకా అంటూ పోలీసుల ఎదుట బుకాయింపుకు దిగాడు.

## కొత్త ఏడాది వేళ భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు



**ముంబయి** కొత్త సంవత్సరం వేళ భారీ సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్న క్రమంలో భారీగా ట్రాఫిక్ ఉల్లంఘనలు నమోదు అయ్యాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో కొత్త ఏడాది సంబరాల వేల పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చోటుచేసుకున్నాయి. ఒక్క రాత్రిలోనే 17,800 వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో పోలీసులు బుధవారం తెల్లవారుజాము వరకూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుంచి మొత్తం రూ.89.19 లక్షలను జరిమానాల రూపంలో విధించినట్లు చెప్పారు. మితివిరీరిన వేగంతో వాహనాలు నడపడం, సిగ్నళ్లు జంప్ చేయడం, డ్రంకన్ డ్రైవ్ కేసులు వీటిల్లో ఎక్కువగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా.. నగరంలో 8 మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2,184 మంది ఇన్‌స్పెక్టర్లు, 12 వేలకుపైగా కానిస్టేబుళ్లు రోడ్లపై విధులు నిర్వర్తించారని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

# బోల్డ్ డ్రెస్‌లో వైల్డ్‌గా

## అనసూయ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్..

అనసూయ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను ఓ బోల్డ్ డ్రెస్‌లో చాలా వైల్డ్‌గా సెలబ్రేట్ చేసుకుంది. ఆమెకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. తన భర్త, పిల్లలతో కలిసి ఆమె కొత్త ఏడాదికి స్వాగతం పలికింది. కొత్త ఏడాదికి ఆమె చాలా బోల్డ్ డ్రెస్ లో చాలా వైల్డ్ గా వెల్‌కమ్ చెప్పింది.హ్యాపీ 2025 మై లవ్లీస్.. గతేడాది మనలో చాలా మందికి చాలా కష్టంగా సాగిందని నాకు తెలుసు. అయితే ప్రతి సూర్యాస్తమయం రీసెట్ చేసుకోవడానికి ఓ అవకాశం.. ప్రతి సూర్యోదయం కొత్త కళ్లతో మొదలవుతుంది. రీసెట్ చేసుకోవడానికి 365 అవకాశాలు మళ్లీ వచ్చినందుకు.. చెప్పడానికి ఇది బాగానే అనిపిస్తుంది కానీ ప్రతి రోజూ ఏదో ఒక తప్పు చ్టేసేయకండి అంటూ అనసూయ అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెప్పింది.తన న్యూఇయర్ సెలబ్రేషన్స్ ఫొటోలు, వీడియోలను అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసింది.తన భర్త, పిల్లలతో కలిసి అనసూయ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకుంది.న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో భాగంగా ఆమె ఓ ఈవెంట్ కు వెళ్లినట్లు ఫొటోలు చూస్తే తెలుస్తోంది.

Anasuya







సోయగం
Soyagam